# హుస్నాబాద్‌లో ఓటు వేసిన మంత్రి ప్రభాకర్

సిద్దిపేట: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా హుస్నాబాద్ టౌన్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) లో మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. వేరు వేరు క్యూలైన్ల లో నిలబడి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పట్టబద్రునిగా ఓటు హక్కు వినియోగించు కున్న.. మిగతా పట్టభద్రులు అందరి విధిగా ప్రజాస్వామ్యంలో ఓటుకు ఉన్న విలువ ఆధారంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి తెలంగాణ కు రావాల్సిన ప్రాజెక్టు ల పై మాట్లాడారు. తెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టులు గత 10 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, బీఆర్ఎస్ పార్టీ మమ్మల్ని సంప్రదించలేదు రాష్ట్రానికి ఏం కావాలో అడగలేదు.. ముఖ్యమంత్రి ప్రధాని వస్తే కలవడంలేదు, రాష్ట్ర మంత్రులు కేంద్ర మంత్రులను కలిసి ఏమేమి కావాలో అడుగుతలేరు అనే కారణంతో 10 సంవత్సరాలు నడిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ముఖ్యమంత్రి గారు, మంత్రులు ఎంపీలు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని ఫెడరల్ సిస్టం లో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అనే సంబంధాల దృశ్య రాష్ట్రానికి అవసరమైన అన్ని ప్రాజెక్టులు అడుగుతున్నాం. రాష్ట్రానికి రావాల్సిన ఏ ప్రాజెక్టు రాకపోయినా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి బాద్యులువారు ఆపుతున్నట్లు ప్రజలు భావించాల్సి వస్తుంది. ఇప్పటి వరకు మెట్రో మలిదశ ,మూసి ,%శీతీతీ% అవతల ట్రిపుల్ ఆర్ ,హైదరాబాద్ తాగు నీటి సమస్య ఇతర కార్యక్రమాలకు సంబంధించి ఉపాధి అవకాశాలు మెరుగుపడే అంశాలకు సంబంధించి అనేకమైన ప్రాజెక్టులు కేంద్రానికి సమర్పించాం. కేంద్రం తెలంగాణ రాష్ట్ర



విభజనకు సంబంధించిన హామీలు నెరవేర్చల్సి ఉంది. 10 సంవత్సరాలుగా బీఆర్ఎసక్ ప్రభుత్వం మిమ్మల్ని అడుగుత లేదని కారణం చూపారు. మేము కాలికి బట్ట కట్టుకొని కేంద్రం చుట్టూ తిరుగుతున్నాం. ఇవి రాకపోతే మా బాధ్యత అని ఉల్టా దాడి చేస్తున్నారు. కేంద్రంలో ఉన్న అధికార పార్టీ మంత్రులుగా మీరు ఈ రాష్ట్ర ప్రయోజనాల కనుగుణంగా రాష్ట్ర ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రానికి నిధులు తేవాల్సిందేనని అన్నారు. నిధులు తేకపోతే ఈ రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని అసమర్థులుగా చూస్తారు. మీరు బీఆర్ఎస్ %ం% పార్టీ వేరు కాదు అని గమనించాల్సి వస్తుంది. మీరు బిఆర్ఎస్ పార్టీ కలిసి ఇప్పుడు జరుగుతున్న పరిస్థితుల్లో ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తి అని ముందు నుండి చెబుతున్నాం. తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి మేము తెలంగాణ ప్రభుత్వముగా ప్రతి రూపాయి జీఎస్టీ ప్రతి పన్ను రూపములో ఎక్కడ తేడా రానివ్వడం లేదు. కానీ తెలంగాణ ప్రయోజనాలకు పై కూడా అంతే స్థాయిలో గట్టిగా కొట్లాడుతాం. తెలంగాణ కు ప్రతి ప్రాజెక్టు తేవాల్సిన బాధ్యత కిషన్ రెడ్డి ది లేదంటే భవిషత్ లో తీవ్ర పోరాటాలు జరుగుతాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్ గా తీసుకున్న కుల సర్వే పై మొదటి వారంలో శాసన సభలో చట్టం చేసి రాజకీయ విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు చేసే తీర్మానాన్ని కేంద్రం ఎప్పుడైతే ఈ బీసీ కి సంబంధించి మీరు షెడ్యూల్లో మార్చుకున్నారో అదేవిధంగా దీనిని కూడా దాని మాదిరిగానే మార్చలిసిందే. రాజకీయ కారణం చూపిస్తే సరిపోదు. గుజరాత్ లో ప్రధాని స్టేట్మెంట్ ఉంది కానీ మాదిరిగానే రిజర్వేషన్లు ఇస్తున్నామని చెప్పారు. తప్పుడు ప్రచారాలు చేసి మత పరమైన పబ్బం గడుపుతున్నారు. క్రికెట్ లు పాకిస్తాన్ ఇండియా అంటూ రాజకీయాలు రెచ్చగొడుతున్నారు. మాకు తెలంగాణ ప్రయోజనాలు ప్రజల అభివృద్ధి ముఖ్యం. తమిళనాడు అన్ని రాజకీయ విభేదాలు ఉన్న అభివృద్ధి ప్రయోజనాలు విషయంలో అందరి మాట ఒక్క మాట మీద ఉంటారు. తెలంగాణకు సంబంధించిన ప్రయోజనాల విషయంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తో కేంద్రంలో ఉన్న బీజేపీ కలిసి వచ్చి పెద్దన్న పాత్ర పోషించి నిధులు కేటాయించే ప్రయత్నం చేయాలి వారి బాధ్యత లేదంటే తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం చూస్తూ ఊరుకోదని అన్నారు.

కేటీఆర్ మాటలు వింటే నవ్వుతున్నారు. ఢిల్లి లో కాంగ్రెస్ ఓడిపోతే ట్వీట్ చేస్తున్నారు.. పంటలు ఎండిపోతే ట్వీట్ చేస్తున్నారు. అందరూ మంచిగా ఉండలని సమృద్ధిగా వర్షాలు ఉండలని నిన్ననే శివరాత్రి మొక్కుకున్నాం. అందరూ మంచిగా ఉండలని మొక్కుకో వర్షాలకు ఎవరు ఏం చేయలేరు. ఈ ప్రభుత్వం తాగు సాగు నీటికి చర్యలు తీసుకుంటుందని అన్నారు.



## స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకున్న పట్టభద్రులు, ఉపాధ్యాయులు

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 27: ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నేడు నిర్వహించిన ఎం ఎల్ సి ఎన్నికల పోలింగ్ లో అధిక శాతం ఓట్లు పోలయ్యాయి. పట్టభద్రుల ఎం ఎల్ సి అభ్యర్థులకు ఓటు వేయడానికి మండలంలోని పలు గ్రామాలకు చెందిన పట్టభద్రులు పోలింగ్ కేంద్రానికి వెల్లి స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎల్లారెడ్డి పేటకు చెందిన కార్తీక్ రెడ్డి మిత్రబృందం, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య హేమలత దంపతులు వారి కుమారుడు, జిల్లా రెడ్డి సంగం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి దంపతులు, స్థానిక ఐ టి ఐ ప్రిన్సిపాల్ మహేందర్ రెడ్డి దంపతులతో పాటు పలువురు బి అర్ ఎస్ పార్టీ కి, కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీలకు చెందిన పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎం ఎల్ సి కి విశ్రాంత ఉపాధ్యాయులు, వర్కింగ్ ఉపాద్యాయులు, జర్నలిస్టులు, అడ్వాకెట్లతో పాటు నూతనంగా ఓటును పొందిన పట్ట బద్రులు తమ ఓటు హక్కును విని యోగించు కున్నారు. ఎల్లారెడ్డి పేట మండలంలోని 1441 మంది పట్టభద్రులు ఓటు హక్కు కలిగి వుండగా 956 మంది పట్ట భద్రులు తమ ఓటు హక్కును వినియోగించు కోగా 88 మంది ఉపాద్యాయులు ఉపాద్యాయ ఎం ఎల్ సి కి ఓటు హక్కు కలిగి వుంటే 77 మంది ఉపాద్యాయులు తమ ఓటును నచ్చిన వారికి వేసి రాజ్యాంగం కల్పించిన ఓటు విలువను కాపాడారు.ద



## అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహిద్దాం

### సమీక్షా సమావేశంలో జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్ & పిఎం కవితా నాయుడు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 27: సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో సింగరేణి ప్రధాన కార్యాలయము నందు కార్పొరేట్ పరిధి లోని వివిధ డిపార్ట్మెంట్ల నందు పని చేసే మహిళా ఉద్యోగులకు కేసిఓఏ క్లబ్ నందు సేవా సభ్యులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించుటకు చేయవలసిన ఏర్పాట్ల గురించి ఈ రోజు అనగా గురు వారం నాడు సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం(పర్సనల్) వెల్ఫేర్ ఛాంబర్ నందు మహిళా ఉద్యోగులతో సింగరేణి సేవా సెక్రటరీలతో సంబంధిత అధికారులతో జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్ %డ% పిఎం కవితా నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భముగా జిఎం జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్ %డ% పిఎం కవితా నాయుడు మాట్లాడుతూ మార్చ్ 8 వ తేదీన సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్నిఅత్యంత ఘనంగా నిర్వహించుటకు సింగరేణి సంస్థ ఏర్పాట్లను ప్రణాళికలను సిద్ధం చేస్తుందని, ఇందులో భాగంగా కార్పొరేట్ ఏరియా మహిళా ఉద్యోగులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంధర్భముగా హెడ్డాఫీస్ లో వివిధ క్రీడా పోటీలను నిర్వహించి సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ నందు 08.03.2025న సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులందజేస్తామన్నారు. అదే విధముగా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సేవా సమితి సభ్యులకు తేదీ: 10.03.2025 న కేసిఓఏ క్లబ్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంధర్భముగా ఆటల పోటీలను సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానం చేస్తామన్నారు. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని విజయవంతముగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లను చేయవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్ %డ% పిఎం కవితానాయుడు తో పాటు డిజిఎం(పర్సనల్) .జి.రాజేంద్ర ప్రసాద్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్) కె .ఉదయ్ కుమార్, మహిళా ఉద్యోగులు, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద్ , స్పోర్ట్స్ సుపర్వైసర్ ఎం సి ఫాస్నేట్, సేవా సెక్రటరీ సుజాత సేవా కొ-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## అమ్మ భాష తప్పని సరి



కొత్తకోట: అన్ని పాఠశాలల్లో మాతృభాష తప్పని సరి చేస్తూ రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేయడంతో మాతృభాష ప్రియులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో పలు ప్రైవేటు పాఠశాలల్లో సీబీఎస్ఈతో పాటు ఇతర సిలబస్‌ను అమలు చేస్తూ మాతృభాషను పక్కన పెట్టారు. విద్యార్థులు మాతృభాషపై పట్టు కోల్పోవడమే కాదు.. కనీసం చదవడం కూడా రావడం లేదని గ్రహించిన ఎస్‌సీఈఆర్టీ విద్యాశాఖను గట్టిగా అదేశించింది. దీంతో బుధవారం రాత్రి రాష్ట్ర విద్యాశాఖ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా విద్యాశాఖ తెలుగుభాష అమలుపై ఆయా పాఠశాలలకు ఉత్తర్వులు విడుదల చేసింది.

**మార్కుల కోసమే..**

ఇప్పటి వరకు రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు మినహా చాలా ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల్లో తెలుగు భాషను అమలు చేయడం లేదు. సీబీఎస్ఈ, ఐబీఎస్ఈ, తదితర సిలబస్‌ను అమలు చేస్తున్న కార్పొరేట్ పాఠశాలలు భాష ఎంపిక స్థానంలో ఎక్కువ మార్కులు వచ్చేలా అరబిక్, సంస్కృతం విద్యార్థులకు బోధిస్తున్నారు. విద్యార్థులు తెలుగు భాషను పట్టించుకోక పోగా పట్టు కోల్పోతున్నారు. ఈ క్రమంలో భావ వ్యక్తీకరణ, సృజనాత్మకతను కోల్పోతున్నట్లు భాషాభిమానులు అభిప్రాయ పడుతున్నారు.

**ముందు 9వ తరగతికి**

ఇప్పటి వరకు ఉన్నత తరగతులకు తెలుగు పాఠ్యాంశాలు అమలు చేయని పాఠశాలలు తప్పని సరిగా వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలు చేయాలని, ఉన్నత పాఠశాలల్లో వచ్చే విద్యా సంవత్సరంలో 9వ తరగతికి, 2026-2027 నుంచి 10వ తరగతికి అమలు చేయాల్సిందేనని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు విడుదల చేసింది.

**నిర్ణయం అభినందనీయం**

విద్యార్థులు మాతృభాషపై పట్టు కోల్పోతున్నారు. సరైన తెలుగు వాక్యాలు రాయలేని స్థితిలో ఉన్నారు. దీని వల్ల వారికి సహజ వికాసం అబ్బడం లేదు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం అభినందనీయం.



## మా చిన్న పరిశ్రమలు బతకాలంటే సింగరేణి బొగ్గు ధర తగ్గించాలి

**సింగరేణి ధర అందుబాటులో లేనందునే వేరే చోట కొనుగోలు చేస్తున్నాం**

**మాపై ఆధారపడిన వేల మంది చిన్న ఉద్యోగుల ఉపాధి కూడా మాకు ముఖ్యమే**

**సింగరేణితో ఏళ్ల తరబడి ఉన్న అనుబంధం కోల్పోవాలని కూడా లేదు**

**సింగరేణి భవన్ లో సీఎండీ ఎన్.బలరామ్కు విద్యుత్తేతర బొగ్గు వినియోగదారుల విజ్ఞప్తి**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 27: బొగ్గు ఆధారిత సిమెంటు, స్పాంజ్, ఐరన్, సిరామిక్స్, ఫార్మా వంటి పరిశ్రమలు నేటి క్లిష్ట మార్కెట్ పరిస్థితుల్లో మనుగడ సాగించాలంటే సింగరేణి సంస్థ తన బొగ్గు ధరను తగ్గించాల్సిన అవసరం ఉందని విద్యుత్తేతర పరిశ్రమల యాజమాన్యాలు సింగరేణి సంస్థకు మొర పెట్టుకున్నాయి. ముఖ్యంగా తమ పరిశ్రమల మనుగడ, తమపై ఆధారపడిన వేల మంది స్థానిక చిరు ఉద్యోగుల భవిష్యత్ దృష్ట్యా తక్కువ ధరకు బొగ్గును విదేశాల నుంచి లేదా ఇతర బొగ్గు సంస్థల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందన్నారు.

తొలిసారిగా అన్ని ఏరియాల జీఎంలు, క్వాలిటీ జీఎంలు, క్వాలిటీ ఇన్ఛార్జీలతో కలిసి సింగరేణి భవన్ లో గురువారం సంస్థ నిర్వహించిన విద్యుత్తేతర వినియోగదారుల సమావేశంలో దాదాపు 60కి పైగా సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. గత ఏడాది సింగరేణి ఉత్పత్తి చేసిన 70 మిలియన్ టన్నుల బొగ్గులో 9 మిలియన్ టన్నులను విద్యుత్తేతర వినియోగదారులు కొనుగోలు చేశారని, ఈ ఏడాది కేవలం 5 మిలియన్ టన్నులను మాత్రమే తీసుకోవడానికి కారణాలను ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ తెలుసుకున్నారు.

దీనిపై అన్ని సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ. సింగరేణి తో తమకు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు. రవాణా సమస్యలు లేకుండానే సింగరేణి నుంచి బొగ్గు తీసుకునే అవకాశం కూడా ఉందన్నారు. కానీ, పోటీ మార్కెట్లో ఇప్పటికే తాము ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నామని, సింగరేణి బొగ్గు ధరలు ఎక్కువ ఉన్నందున తాము అంతకన్నా తక్కువ ధరకు లభిస్తున్న కోలిండియా విదేశీ బొగ్గు వైపు మొగ్గు చూపాల్సి వస్తుందని పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుంచి బొగ్గును కొనుగోలు చేస్తున్నప్పటికీ సింగరేణి ధరతో పోల్చితే తక్కువకే లభిస్తోందన్నారు. బొగ్గు ధరను తగ్గిస్తే సింగరేణి నుంచి స్వీకరించడానికి సంసిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

బొగ్గు నాణ్యత విషయంలోనూ లేవనెత్తిన అంశాలపై సంబంధిత అధికారులకు సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు జారీ చేశారు. నాణ్యత విషయంలో కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వినియోగదారుల ప్రయోజనాలను, సింగరేణి మార్కెట్ను రక్షించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలపై సమాలోచనలు జరిపి తగిన నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రోజుల్లో సింగరేణి నుంచి బొగ్గును స్వీకరించాలని కోరారు. త్వరలో మరొక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), ఎగ్జిక్యూటివ్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభానీ , జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, జీఎం(సీపీపీ) మనోహర్, ఓఎస్డీ (మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, డీజీఎంలు సురేందర్ రాజు, శ్రీవాస్తవ, అడిషనల్ మేనేజర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నవభారత్, ఐటీసీ, ఓరియంట్ సిమెంట్, అల్ట్రా టెక్ సిమెంట్, దివీస్ ల్యాబరేటరీస్, హెటిరో ఫార్మా, సిర్పూర్ పేపర్ మిల్స్ తదితర సంస్థల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

# మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలి

**మహిళల వేధింపులపై అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**పని ప్రదేశాల్లో మహిళల పట్ల లైంగిక వేధింపులు నేరం**

**జిల్లా న్యాయ సేవా అధికారి సమస్త కార్యదర్శి భానుమతి**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 27: మహిళలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో మహిళలకు చట్టాలపై అవగాహన సదస్సును సర్వీసెస్ సెక్రటరీ గొల్లపూడి భానుమతి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని ప్రదేశాలలోమహిళా ఉద్యోగులపై తోటి సాహుద్యోగులు లైంగిక వేధింపులకు గురి చేస్తే మహిళా చట్టాలను ఉపయోగించి ఫిర్యాదు చెయ్యాలని




సూచించారు.ఎవరైనా మహిళలు వేధింపులకు గురైతే నేరుగా ఫిర్యాదు చేస్తే విచారణ చేపట్టి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వేధింపులకు గురైన మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదులు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పైన మహిళలకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా కలెక్టర్ మహిళలకు ఆర్థిక అక్షరాస్యత కష్టపడి సంపా దించిన వాటికి విలువను, గుర్తింపును తీసుకవస్తుందన్నా రు. భవిష్యత్ ప్రణాళికలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందన్నారు.బ్యాంకు పరిధిలోని ప్రజలందరూ జీవనజ్యోతి, ప్రధానమంత్రి యోజన ఇతర పథకాలన్నీ వినియోగించుకోవాలని, వాటి గురించి అవగాహన చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు.

అనంతరం జిల్లా న్యాయ సేవా అధికారి సమస్త కార్యదర్శి భానుమతి మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు నేరమని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి జి.భానుమతి తెలిపారు. సేవాధికార సంస్థ ఈ సందర్భంగ న్యాయమూర్తి మాట్లాడుతూ లైగింక వేధింపుల నివారణకు విశాఖ మార్గదర్శకాలను భారతసుప్రీం కోర్టు జారీచేసిందని ఆమె గుర్తు చేశారు. స్త్రీల రక్షణ కోసం చట్టం అనే బలమైన సాధనం ఉందని, ఎంతటి బలవంతుడైన చట్టం ముందు సమానమే అన్నారు. మహిళా సాధికారతకు వ్యక్తులు, వ్యవస్థలు సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టర్ విద్యా చందన, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి, మహిళా శిశు వయోవృద్ధుల శాఖ అధికారి స్వర్ణలత లెనినా, ఎస్బిఐ బ్యాంక్ రీజనల్ మేనేజర్ రాజబాబు, జిల్లా భారత్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.